నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదివారం
26 మే
2024
పేజీలు 8


గుంటూరు
పల్నాడు




## రాజకీయ పార్టీలలో...
# కౌంటింగ్ టెన్షన్

ఎన్నికల్లో ఓటింగ్ ప్రక్రియ ఈ నెల 13న పూర్తికావడంతో ప్రధాన రాజకీయ పార్టీలు జూన్ 4వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపుపై దృష్టి పెట్టాయి. కౌంటింగ్ ఏజెంట్లను నియమించుకునేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు భారీగా కసరత్తు చేస్తున్నాయి. కౌంటింగ్ లో అప్రమత్తంగా ఉండే నాయకులను నియమించుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. ఇందుకు సంబంధించి వ్యూహ ప్రతి వ్యూహాలను కూడా రాజకీయ పార్టీ నాయకులు రూపొందించు కుంటున్నారు. ఎన్నికల్లో బాగా టైట్‌గా ఉన్న నియోజకవర్గాల్లో బలమైన కౌంటింగ్ ఏజెంట్లను నియమించుకోవాలని పార్టీ నేతల భావిస్తున్నారు. ఈనెల 31 లోగా కౌంటింగ్ ఏజెంట్ల పేర్లు పంపాలని ఎన్నికల అధికారులు ఇప్పటికే అభ్యర్థులను కోరారు. దీంతో కౌంటింగ్ జరిగే సమయం దగ్గర పడే కొద్ది పోటీలో ఉన్న అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది..

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



**కౌంటింగ్ వ్యూహాలకు పదును**
**బలమైన ఏజెంట్లను నియమించుకునేందుకు రాజకీయ పార్టీలు వ్యూహం**

సార్వత్రిక ఎన్నికల ఓట్ల కౌంటింగ్ కు 9 రోజులు మాత్రమే గడువు ఉంది. దీంతో రాజకీయ నాయకుల్లో టెన్షన్ మొదలైంది. ఈనెల 13వ తేదీన ఎన్నికల జరిగాయి. గడువు దగ్గర పడటంతో ఈనెల 31 లోగా. కౌంటింగ్ ఏజెంట్లను నియమించుకునేందుకు పోటీలో ఉన్న వైకాపా, తెదేపా అభ్యర్థులు ఏజెంట్లను నియమించుకునేందుకు కసరత్తు చేస్తున్నారు. అయితే కౌంటింగ్ లో శ్రద్ధగా ఉండే ఏజెంట్లను ఏజెంట్లను పార్టీ నేతలు ఎంపిక చేసుకునే పనిలో బిజీగా ఉన్నారు. ఇప్పటివరకు కాస్తంత నిదానించిన పార్టీల నేతలు ఇప్పుడు మళ్లీ అలెర్టు అవుతున్నారు. ఏడు దశల్లో దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సార్వత్రిక ఎన్నికలతో పాటు కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్రం శాసన సభ ఎన్నికలు జరిగాయి. మే 13న కీలకమైన పోలింగ్ పూర్తి అయ్యింది. గతంతో పోలిస్తే పెద్ద ఎత్తున పోల్ జరిగిన నేపథ్యంలో తుది ఫలితంపై ప్రధాన పార్టీలు గెలుపు పై విశ్వాసంతో ఉన్నాయి. ఫలితం తమకు అనుకూలంగా వస్తుందని ఎవరికి వారే అంచనా వేస్తున్నాయి. దీంతో.. ఎవరికి వారు ఆశాభావంతో ఉంటున్నారు. జూన్ 4న కీలకమైన కౌంటింగ్ తో ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుంది. ఇప్పటివరకు జరిగింది ఒక ఎత్తు.. చివర్లో జరిగే కౌంటింగ్ మరో ఎత్తు అన్న సంగతి తెలిసిందే. కౌంటింగ్ వేళ అప్రమత్తంగా ఉండని పక్షంలో ఫలితాలు తారుమారు చేస్తారన్న అనుమానాన్ని ప్రధాన పార్టీలు వ్యక్తం చేస్తున్నాయి. దీంతో.. కౌంటింగ్ కోసం కొత్త కసరత్తు మొదలు పెట్టారు. దీంతో పార్టీలకు కౌంటింగ్ టెన్షన్ మొదలైంది. పోలింగ్ కు కౌంటింగ్ కు మధ్య దాదాపు మూడు వారాల దూరం ఉండటంతో కాస్తంత నిదానించిన పార్టీలు.. నేతలు ఇప్పుడు మళ్లీ అలెర్టు అవుతున్నారు. పోలింగ్ వేళ మిగతా 3వ పేజీలో

## వాహన చోదకులకు కొత్త రూల్స్

- మైనర్ డ్రైవింగ్ చేస్తే రిజిస్ట్రేషన్ రద్దు
- పేరేంట్స్‌కు భారీ జరిమానా

పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ డ్రైవింగ్ లైసెన్స్‌కు సంబంధించి కొత్త రూల్స్ ప్రకటించింది. ఈ ఏడాది జూన్ 1వ తేదీ నుంచి ఈ నిబంధనలు అమల్లోకి రానున్నట్టు వెల్లడించింది. కేవలం ఆర్టీవో ఆఫీస్లలోనే కాకుండా ప్రైవేట్ డ్రైవింగ్ స్కూల్స్ నుంచి కూడా లైసెన్స్‌లు పొందేలా కొత్త నిబంధన చేర్చారు. ఇకపై ప్రైవేట్ డ్రైవింగ్ స్కూల్స్ స్వయంగా డ్రైవింగ్ టెస్టు పెట్టి పాస్ అయిన వాళ్లకి లైసెన్సులు ఇస్తాయి. ఆ మేరకు ఈ స్కూళ్లకు ప్రభుత్వం నుంచి అనుమతి ఉంటుంది. దీంతో పాటు పాత వాహనాలపైనా కఠినంగా వ్యవహరించ మిగతా 3వ పేజీలో







## చల్లబడిన గుంటూరు

రోహిణి కార్తె వచ్చింది. అయితే బంగాళాఖాతంలో ఏర్పడ్డ ఉపరితల ఆవర్తన ప్రభావం వల్ల శనివారం గుంటూరు జిల్లా చల్లబడింది. రోహిణి కార్తె తొలిరోజు ఈ దృశ్యం కనిపించడంతో ఇక కార్త ప్రభావం ఉండదు అనే భావన ప్రజల్లో వ్యక్తం అవుతుంది. అయితే పల్నాడు జిల్లాలో ఎండ తీవ్రంగానే ఉంది.గుంటూరు తో పాటు పలుచోట్ల తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నట్లు వాతావరణ హెచ్చరిక కేంద్రం తెలియజేస్తోంది. రాజస్థాన్ నుంచి విదర్భ, తెలంగాణ మీదుగా బంగాళాఖాతం వరకూ విస్తరించిన ఉపరితల ద్రోణి ప్రభావంతో ఏపీ, తెలంగాణ, మహారాష్ట్ర సహా వేర్వేరు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి..

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

### గుంటూరులో రూ . 2.61 లక్షల నకిలీ మిర్చి
## విత్తనాలు స్వాధీనం



- విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా దాడి
- జెసి కోర్టులో కేసు నమోదు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

గుంటూరు నగరంలో ఏటుకూరు రోడ్డు లో ఉన్న “సింధూరి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ లో కల్తీ మిర్చి విత్తనాలు విక్రయిస్తున్నారు. ఈ మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు సమాచారం అందింది. దీంతో, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ ఇనస్పెక్టర్ జనరల్ ఆదేశముల మేరకు, గుంటూరు రీజనల్ విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ అధికారి కె. ఈశ్వర రావు , అధికారులు, స్థానిక పట్టణ వ్యవసాయ శాఖ అధికారితో కలసి గుంటూరు నగరం ఏటుకూరు రోడ్డు లో ఉన్న “సింధూరి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్”శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో మిగతా 3వ పేజీలో

# ఎకానమి

## APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

### పంచవర్ష ప్రణాళికలు

**ప్రాక్టీస్ బిట్స్ :**

**1. ఈ క్రింది జతలను గమనించండి :**

ప్రణాళిక కాలం

ఎ. రెండవ పంచవర్ష ప్రణాళిక - 1956-61

బి. మూడవ పంచవర్ష ప్రణాళిక - 1961-66

సి. నాల్గవ పంచవర్ష ప్రణాళిక - 1966-71

డి. మొదటి పంచవర్ష ప్రణాళిక - 1951-56

పై జతలలో ఏది సమంజ్జీగా ఉన్నాయి?

1. ఎ,బి మరియు సి 2. బి,సి మరియు డి

3. ఎ,సి మరియు డి 4.ఎ,బి మరియు డి

జవాబు : 4

**2. కింది జతలను గమనించండి :**

పంచవర్ష ప్రణాళిక ప్రధానలక్ష్యం

ఎ. 11వ ప్రణాళిక 1 భారీ పరిశ్రమల అభివృద్ధి

బి. 8వ ప్రణాళిక 2. పేదరిక నిర్మూలన

సి. 5వ ప్రణాళిక 3. సమ్మిళిత వృద్ధి

డి. 2వ ప్రణాళిక 4 మానవ వనరుల అభివృద్ధి

పైన తెలిపిన వివరాలతో వాటిని సరిగా జతచేయండి

1. ఎ-2, బి-3, సి-1, డి-4

2. ఎ-3, బి-4, సి-2, డి-1

3. ఎ-4, బి-2, సి-3, డి-1

4. ఎ-1, బి-2, సి-4, డి-3

జవాబు : 2

**3. ఆరవ పంచవర్ష ప్రణాళిక సాధించదలచిన ప్రధాన ఉద్దేశాలు ఏవి?**

ఎ. సుస్థిర వృద్ధి, ఆర్థిక స్వావలంబన, గరీబీ హటావో

బి. సమ్మిళిత వృద్ధి

సి. ఆహారధాన్యాల ఉత్పత్తిలో స్వయం సంవృద్ధి

డి. ఉపాధి కల్పన ద్వారా పేదరిక నిర్మూలన

జవాబు : డి

**4. 15 నుండి 20 లేదా 25 సంవత్సరాల కాల పరిమితిలో సాధించవలసిన లక్ష్యాలను నిర్దేశించుకొని ప్రణాళికలో కొనసాగింపు ఉండేటట్లు చేసే ప్రణాళికను ఏమంటారు?**

ఎ. కేంద్రీకృత ప్రణాళిక బి. ప్రజాస్వామిక ప్రణాళిక

సి. దీర్ఘదర్శి ప్రణాళిక డి. నిరంతర ప్రణాళిక

జవాబు : సి

**5. నిరంతర ప్రణాళిక సంబంధించి సరికానిది?**

ఎ. గున్నార్ మిర్డాల్ ప్రవేశపెట్టాడు

బి. దీని డ్రాఫ్ట్ తయారుచేసిన వ్యక్తి లక్డావాలా

సి. ఇండియాలో జనతా ప్రభుత్వం ప్రవేశపెట్టెను.

డి. ఇందిరాగాంధీ 1981 సంవత్సరంలో రద్దు చేసింది.

జవాబు : డి

**6. ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో రవాణా, కమ్యూనికేషన్ల రంగానికి అధిక నిధులను కేటాయించారు?**

ఎ. రెండవ పంచవర్ష ప్రణాళిక

బి. ఐదవ పంచవర్ష ప్రణాళిక

సి. నాలుగవ పంచవర్ష ప్రణాళిక

డి. ఆరవ పంచవర్ష ప్రణాళిక

జవాబు : ఎ

**7. క్రింది వాటిని జతపరచండి**

ఎ. మొదటి ప్రణాళిక 1. డి.ఆర్. గాడ్గిల్

బి. మూడవ ప్రణాళిక 2. హారడ్ - డోమర్

సి. నాలుగవ ప్రణాళిక 3. ప్రణబ్ ముఖర్జీ

డి. ఎనిమిదవ ప్రణాళిక 4. అశోక్ మెహతా

ఎ. ఎ-4, బి-3, సి-1, డి-2

బి. ఎ-1, బి-2, సి-3, డి-4

సి. ఎ-2, బి-4, సి-1, డి-3

డి. ఎ-1, బి-3, సి-4, డి-2

జవాబు : సి

**8. ఉపాధ్యక్షులకు సంబంధించి కింది వానిలో తప్పు అంశం**

ఎ. 1వ ప్రణాళిక - గుల్జారీలాల్ నందా

బి. 2వ ప్రణాళిక - మహలనోబిస్

సి. 4వ ప్రణాళిక - డి.ఆర్. గాడ్గిల్

డి. 5వ ప్రణాళిక - పి.ఎన్. హక్సర్

జవాబు : బి

**9. 8 శాతానికి పైగా వృద్ధి రేటును సాధించిన ప్రణాళిక**

1. 10వ పంచవర్ష ప్రణాళిక

2. 11వ పంచవర్ష ప్రణాళిక

3. 7వ పంచవర్ష ప్రణాళిక

4 8వ పంచవర్ష ప్రణాళిక

జవాబు : 2

**10. ప్రణాళికా సంఘానికి ఎక్స్-అఫిషియో ఛైర్పర్సన్ ఎవరు?**

ఎ. ఆర్‌బిఐ గవర్నర్ బి. రాష్ట్రపతి

సి. ప్రధానమంత్రి డి. కేంద్ర ఆర్థిక మంత్రి

జవాబు : సి

**11. పన్నెండవ ప్రణాళిక (2012-17)లో లక్ష్యంగా పెట్టుకున్న మరియు వాస్తవంగా సాధించిన వృద్ధిరేట్లు కింది వానిలో**

ఎ. 5% మరియు 6%

బి. 5.6% మరియు 6.8%

సి. 8% మరియు 6.7%

డి. 4.5% మరియు 4.1%

జవాబు : సి

**12. 12వ పంచవర్ష ప్రణాళికకు సంబంధించి కింది అంశాలలో సరికానిది ఏది?**

ఎ. అత్యధిక కేటాయింపులు సామాజిక సేవలకోసం చేయబడింది.

బి. ఆహారభద్రతను సాధించుటకు తగిన చర్యలు తీసుకోలేదు.

సి. మిషన్ ఇంద్రధనుష్ పథకాన్ని ప్రారంభించారు.

డి. స్కిల్ ఇండియా మిషన్ పథకాన్ని ప్రారంభించారు.

జవాబు : బి

**13. ఆర్థికవృద్ధికి సంబంధించి కింది వానిలో దేనిని వృద్ధిగా భావిస్తారు?**

ఎ. ద్రవ్యరూపంలో గల జిడిపి వృద్ధి

బి. ద్రవ్యరూపంలో గల తలసరి ఆదాయవృద్ధి

సి. వాస్తవ రూపంలో గల తలసరి ఆదాయవృద్ధి

డి. వాస్తవ రూపంలో గల జిడిపి వృద్ధి

జవాబు : సి

**14. ఆర్థికాభివృద్ధికి సంబంధించి ఈ క్రింది వానిలో సరైనది పేర్కొనుము**

ఎ. వృద్ధి మరియు వ్యవస్థాపూర్వకమైన మార్పులు

బి. ఇది సంకుచితమైన భావన

సి. ఇది దీర్ఘకాలానికి చెందినది

డి. పరిమాణాత్మక, గుణాత్మకమైన భావన

1. ఎ మాత్రమే 2. బి మరియు సి

3. ఎ మరియు సి 4. ఎ,సి&డి

జవాబు : 4

**15. ఆర్థికాభివృద్ధిలో నవకల్పనల ప్రాధాన్యతను, వ్యవస్థాపకుని ప్రాధాన్యతను నొక్కి చెప్పిన ఆర్థికవేత్త?**

ఎ. జె.బి. సే బి. షుంపీటర్

సి. రగ్నార్ నర్క్సే డి. గున్నార్ మిర్డాల్

జవాబు : బి

**16. నీతి ఆయోగ్ అనుపదములో నీతి (ఎన్ఐటిఐ) అంటే**

ఎ.నేషనల్ ఇన్నోవేషన్ టెక్నాలజీ ఆఫ్ ఇండియా

బి. నేషనల్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇనిస్టిట్యూషన్

సి. నేషనల్ ఇనిస్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా

డి. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఇండియా

జవాబు : సి

**17.క్రింది వానిలో నీతి ఆయోగ్ సరికానిది ఏది?**

ఎ. పంచవర్ష ప్రణాళికలకు తుది ఆమోదం తెల్పడం

బి. జ్ఞానం, ఆవిష్కరణ మరియు వ్యవస్థాపక మద్దతు వ్యవస్థను సృష్టించడం

సి. జాతీయ అభివృద్ధి ప్రాధాన్యతల రంగాలు మరియు వ్యూహాల భాగస్వామ్య దృష్టిని రూపొందించడం.

డి.సహకార సమాఖ్య వాదాన్ని పెంపొందించుట.

జవాబు : ఎ

### పంచవర్ష ప్రణాళికలు : ప్రధాన లక్ష్యాలు, వృద్ధి పనితీరు

| ప్రణాళిక కాలం | ప్రణాళికాసంఘం అధ్యక్షులు | ఉపాధ్యక్షులు | వ్యూహకర్త | నమూనా | ప్రణాళిక- ప్రధానలక్ష్యం | వృద్ధిరేటు నిర్దేశిత | వాస్తవ |
|---|---|---|---|---|---|---|---|
| 1. 1951-56 | జవహర్‌లాల్ నెహ్రూ | గుల్జారీలాల్ నంద | ఎమ్. విశ్వేశ్వరయ్య | హారడ్-డోమర్ | వ్యవసాయం, నీటిపారుదల అభివృద్ధి | 2.1 | 3.6 |
| 2.1956-61 | జవహర్‌లాల్ నెహ్రూ | ఐ.టి. కృష్ణమాచారి | పి.సి. మహలనోబిస్ | 4 రంగాల నమూనా | భారీ తరహా పరిశ్రమల అభివృద్ధి | 4.5 | 4.1 |
| 3.1961-66 | 1. జవహర్‌లాల్‌నెహ్రూ 2. లాల్‌బహుదూర్ శాస్త్రి 3. ఇందిరాగాంధీ | 1. సి.ఎమ్.త్రివేది 2. అశోక్ మెహతా | 1. అశోక్ మెహతా 2. పీతాంబర్ పంత్ | 4 రంగాల నమూనా | ఆహారధాన్యాల ఉత్పత్తిలో స్వయం సంవృద్ధి | 5.6 | 2.8 |
| 4.1969-74 | ఇందిరాగాంధీ | డి.ఆర్. గాడ్గిల్ | 1. అశోక్ రుద్ర 2. అలెన్ మన్నా | 4 రంగాల నమూనా | సుస్థిరవృద్ధి ఆర్థిక స్వావలంబన గరీబీ హటావో | 5.7 | 3.3 |
| 5.1974-79 | 1.ఇందిరాగాంధీ 2. మొరార్జీ దేశాయ్ | పి.ఎన్. హక్సర్ | 1. సి. సుబ్రహ్మణ్యం 2. డి.పి. ధర్ | 4 రంగాల నమూనా | పేదరిక నిర్మూలన స్వావలంబన | 4.4 | 4.8 |
| 6.1980-85 | 1. ఇందిరాగాంధీ 2. రాజీవ్ గాంధీ | 1. ఎన్.డి. తివారీ 2.యస్.బి. చవాన్ | డి.టి. లక్డావాలా | 4రంగాల నమూనా | ఉపాధి కల్పన ద్వారా పేదరిక నిర్మూలన | 5.2 | 5.7 |
| 7.1985-90 | 1. రాజీవ్‌గాంధీ 2. వి.పి. సింగ్ | డా. మన్మోహన్‌సింగ్ | మన్మోహన్‌సింగ్ పకీలు-బ్రహ్మానందం | 4రంగాల నమూనా వేతన వస్తు నమూనా | ఆహారధాన్యాల ఉత్పత్తి ఉత్పాదకత పెంపుదల | 5.0 | 6.0 |
| 8.1992-97 | 1. పి.వి. నరసింహారావు 2. వాజ్‌పేయి 3. దేవెగౌడ | ప్రణబ్‌ముఖర్జీ | ప్రణబ్ ముఖర్జీ | ఎల్‌పిజి నమూనా | మానవ వనరుల అభివృద్ధి | 5.6 | 6.8 |
| 9.1997-2002 | 1. ఐ.కె. గుజ్రాల్ 2. వాజ్‌పేయి | మధు దండావతే | మధుదండావతే | ఎల్‌పిజి నమూనా | సమానత్వం, సామాజిక న్యాయంతో కూడిన ఆర్థిక వృద్ధి | 6.5 | 5.4 |
| 10. 2002-07 | 1. వాజ్‌పేయి 2. మన్మోహన్‌సింగ్ | కె.సి.పంత్ | కె.సి. పంత్ | ఎల్‌పిజి నమూనా | సమానత్వం, సామాజిక న్యాయం,నాణ్యమైన నూతన వనరుల పెంపు | 8.0 | 7.5 |
| 11.2007-2012 | మన్మోహన్‌సింగ్ | మాంటెగ్‌సింగ్ అహ్లూవాలియా | మాంటెగ్‌సింగ్ అహ్లూవాలియా | ఎల్‌పిజి నమూనా | సమ్మిళిత వృద్ధి | 9.0 | 8.3 |
| 12. 2012-17 | 1. మన్మోహన్‌సింగ్ 2. నరేంద్రమోడీ | మాంటెగ్‌సింగ్ అహ్లూవాలియా | మాంటెగ్‌సింగ్ అహ్లూవాలియా | ఎల్‌పిజి నమూనా | సత్వర, సుస్థిర మరింత సమ్మిళితవృద్ధి | 8.0 | 6.7 |



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

# వివిఐటి కళాశాలకు " ఎన్.బి.ఏ టైర్1" అక్రిడిటేషన్



**పెదకాకాని మేజర్ న్యూస్ :** వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్, మెకానికల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాలకు మూడు సంవత్సరాలపాటు ప్రతిష్టాత్మక నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ టైర్1 గుర్తింపు లభించినట్లు కళాశాల ఛైర్మన్ వాస్ రెడ్డి విద్యాసాగర్ తెలిపారు. కేవలం వివిఐటి కళాశాల మాత్రమే అర్హతగలిగిన అన్ని విభాగాలలో ఎన్.బి.ఏ గుర్తింపు దక్కించుకో గలగటం విశేషం అని తెలిపారు. స్వయంప్రతిపత్తి కలిగిన కళాశాలలకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ టైర్1 గుర్తింపును అందిస్తుందని వివరించారు. సి.ఎస్.ఈ, మెకానికల్, ఈ.ఈ.ఈ విభాగాలకు చెందిన ఉన్నతస్థాయి విద్యాప్రమాణాలు, అధునాతన పద్ధతులతో బోధన, పరిశ్రమ అవసరాలను గుర్తించేలా క్షేత్రస్థాయి సందర్శనలు, సుధీర్ఘ అనుభవం గల అధ్యపకులు, మౌళిక వసతులను పర్యవేక్షించిన ఎన్.బి.ఎ బృందం 2026 వరకూ టైర్1 గుర్తింపు ఉత్తర్వులు అందించినదని తెలిపారు. విద్యార్థులు మెరుగైన ఉత్తీర్ణతతో పాటు అత్యధిక సంఖ్యలో ఉపాధి, విదేశీ, ఉన్నత విద్యాఅవకాశాలను అందిపుచ్చు కోవడం ద్వారా జాతీయ స్థాయి గుర్తింపు పొందగలిగినదని అన్నారు. ఎస్.బి.ఎ. గుర్తింపు పొందటం ద్వారా విద్యార్థులకు విదేశీ విశ్వవిద్యాలయాలలో సులభంగా ప్రవేశాలను, మెరుగైన ఉపాధికల్పన అవకాశాలు అందించవచ్చని పేర్కొన్నారు. గ్రామీణప్రాంత విద్యార్థులకు మరింత నాణ్యమైన సాంకేతిక విద్య, ఉపాధి అందించటమే లక్ష్యం అన్నారు. గుర్తింపు పొందుటకు కారకులైన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ప్రిన్సిపల్ డాక్టర్ వై. మల్లిఖార్జునరెడ్డి, కళాశాల కార్యదర్శి ఎస్.బదరీ ప్రసాద్, సంయుక్త కార్యదర్శి మామిళపల్లి శ్రీకృష్ణ, అకడమిక్ డీన్ డాఎం కె.గిరిబాబు అభినందించారు.

## బుద్ధుని బోధనలు అజరామరం



**గుంటూరు జిల్లానేటి దినపత్రిక సూర్య బ్యూరో**

బుద్ధుని బోధనలను స్ఫూర్తిగా తీసుకొని కులమత అసమానతల నిర్మూలనకు యువత నడుం కట్టాలని జన చైతన్య వేదిక అధ్యక్షులు వి లక్ష్మణ్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక వ్యవసాయ కళాశాల బి వి నాథ్ ఆడిటోరియంలో జరిగిన బుద్ధ జయంతి వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రశ్నించే తత్వాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని ఆయన కోరారు. నేడు దేశంలో ఆర్థిక అసమానతలు అధికంగా ఉన్నాయని. జాతీయ ఆదాయం లో 22 శాతాన్ని 1శాతం జనాభ అనుభవిస్తుందని చెప్పారు. ఈ అసమానతల నిర్మూలనకు అందరం కృషి చేయాలని లక్ష్మణరెడ్డి చెప్పారు. కోరికలు తగ్గించుకొని, బుద్ధుడి మార్గాన్ని అందరూ అనుసరించాలని కోరారు.ఈ కార్యక్రమానికి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు మాట్లాడుతూ బుద్ధుని బోధనలు తరతరాలకు మార్గదర్శకాలని చెప్పారు. వాటిని ఆచరించి జీవితంలో రాణించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఆచార్యులు డాక్టర్ అరవింద్ ,పౌర సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ కే విజయ్ కుమార్, విశ్రాంత అధ్యాపకులు జి శాంతారామ్, ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు ప్రసంగించారు.. తొలుత బుద్ధుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తిరువీధుల శంకర ప్రసాద్, కోట వెంకటేశ్వర రెడ్డి, కరణం రవీంద్ర, అవుల వెంకటేశ్వర్లు, శంకర రావు, సుభాని పాల్గొన్నారు.

## సాంస్కృతిక రంగంలో విప్లవాత్మక మార్పులకు ఐపిటిఏ పునాది

**పొన్నూరు మేజర్ న్యూస్ :** భారత సాంస్కృతిక రంగంలో విప్లవాత్మక మార్పులకు పునాది వేసింది ఐపిటిఏ (ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్) దాని అనుబంధంగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఆవిర్భవించిందని ఆంధ్ర ప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు అన్నారు ఇండియన్ పీపుల్స్ థియేటర్స్ అసోసియేషన్ 1943 సంవత్సరం మే 25వ తేదీన బొంబాయిలో భారత కమ్యూనిస్టు పార్టీ ప్రథమ మహాసభల సందర్భంగా దేశవ్యాప్త సంస్థగా ఏర్పడినది ఐపిటిఏ ఇండియన్ పీపుల్స్ థియేటర్స్ అసోసియేషన్ మొదటి అధ్యక్షులుగా ఎస్ఎం జోషి ప్రధాన కార్యదర్శిగా అనిల్ డిసల్వా ఎన్నికయ్యారు కార్యవర్గ సభ్యులుగా ఆంధ్రప్రదేశ్ నుండి డాక్టర్ టి రాజారావు గారిని ఎన్నుకున్నారు జవహర్లాల్ నెహ్రూ డాక్టర్ రాజేంద్రప్రసాద్ సరోజినీ నాయుడు మొదలగు వాడు ఆ జాతీయ మహాసభలను శుభాకాంక్షలు తెలియజేశారు ప్రముఖ నటులు రచయితలు అయిన బల్రాజ్ సహాని ఏకే అబ్బాస్ పృథ్వీరాజ్ కపూర్ శాంతారామ్ శంభో మిత్ర , హరీన్ చటో పాద్యాయ మొదలగు ప్రముఖులంతా ఇప్టా (ఇండియన్ పీపుల్స్ థియేటర్స్ అసోసియేషన్)లో భాగస్వాములే అని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి రామారావు అన్నారు ఇఫ్టా ఆవిర్భావ దినోత్సవం గా పొన్నూరులో స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు కళ కళకోసం కాదు ప్రజల కోసమని కళ ద్వారా ప్రజలను చైతన్య పరచాలని యుక్త ముఖ్య ఉద్దేశం అనీ అన్నారు. ఏపీటీఏ (ఇండియన్ పీపుల్స్ దిరేటర్స్ అసోసియేషన్) దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో తమ శాఖల ద్వారా ప్రజలను చైతన్య పరస్తున్న అతి పెద్ద సంస్థ అని అన్నారు. ఈకార్యక్రమంలో కళాకారులు గంటా. రాజేంద్ర, దేవరకొండ శ్రీనివాస్, చైతన్య, జి.ఏడు కొండలు, నరసింహా రావు, వలీ పాల్గొన్నారు. ఈకార్య క్రమానికి ప్రజా నాట్య మండలి పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు జంపని గోవిందరాజు అధ్యక్షత వహించారు.



# చల్లబడిన గుంటూరు

## ఉపరితల ద్రోణి ప్రభావం

## రోహిణి కార్తి రోజు వాతావరణంలో మార్పు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాజస్థాన్ నుంచి విదర్భ, తెలంగాణ మీదుగా బంగాళాఖాతం వరకూ విస్తరించిన ఉపరితల ద్రోణి ప్రభావంతో ఏపీ, తెలంగాణతో సహా వేర్వేరు ప్రాంతాల్లో శనివారం విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మరో వైపు తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం గంటకు 17 కి.మీ వేగంతో ఉత్తరదిశగా కదులుతున్నట్టు అమరావతిలోని వాతావరణ విభాగం తెలిపింది. ప్రస్తుతం ఇది పశ్చిమ బెంగాల్‌కు ఆగ్నేయంగా 480 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉందని స్పష్టం చేసింది. శనివారం రాత్రికి ఇది తుపానుగా మారి ఆదివారం అర్ధరాత్రికి సాగర్ ద్వీపం- ఖేపుపారా వద్ద తీరం దాటుతుందని స్పష్టం చేసింది. ప్రస్తుతం తుపాను ప్రభావం కోస్తాంధ్ర తీరంపై లేకపోయినా ఉపరితల ద్రోణి కారణంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. రాగల రెండు రోజుల పాటు ఏపీలోని కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో ఉరుములతో కూడిన మోస్తరు జల్లులు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. తదుపరి వాతావరణం పొడిగా మారుతుందని స్పష్టం చేసింది. మరోవైపు నైరుతి రుతుపవనాలు మరింత క్రియాశీలకంగా మారాయి. అరేబియా సముద్రంలోని చాలా ప్రాంతాలకు ఇవి విస్తరించాయని.. మరింతగా పురోగమించి కేరళ తీరాన్ని ఈనెల 31 లోగానే తాకే అవకాశముందని భారత వాతావరణ విభాగం తెలిపింది.

## రాజకీయ పార్టీల్లో కౌంటింగ్ టెన్షన్..!

(మొదటి పేజీ తరువాయి)

తాము అమలు చేయాలని భావించిన వ్యూహాలు ఎంతమేర అమలు చేశామన్న దానిపై సమీక్షలు జరుపుకుంటూ.. కౌంటింగ్ రోజు అనుసరించాల్సిన విధానాలు ఏమిటన్న దానిపై సుదీర్ఘంగా చర్చలు జరుపుతున్నారు. పోలింగ్ వేళ ఏపీలోని పలు జిల్లాల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. పోలింగ్ పూర్తి అయిన తర్వాత కొన్ని జిల్లాల్లో హింసాత్మక చర్యలు చోటు చేసుకోవటం తెలిసిందే. ఈ నేపథ్యంలో కౌంటింగ్ కీలకంగా మారింది. ఎన్నిలక పలితాల్ని డిసైడ్ చూసే కౌంటింగ్ వేళ.. నియమించుకునే ఏజెంట్లు ఏ తీరులో వ్యవహరించాలన్న దానిపై పార్టీలు దిశానిర్దేశం చేస్తున్నాయి. ఎలాంటి పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలి? ఎలా రియాక్టు కావాలి? అన్న దానిపై ఎత్తుగడలను సిద్ధం చేసుకుంటున్న పార్టీలు అందుకు తగ్గట్లుగా తమ సైన్యాన్ని సిద్ధం చేస్తున్నాయి. ఇంతకాలం పోలింగ్ టెన్షన్ లో ఉన్న నేతలు.. అభ్యర్థులు.. మద్దతుదారులు ఇప్పుడు కౌంటింగ్ అటెన్షన్ కు వచ్చేసినట్లుగా చెబుతున్నారు. ఈసారి ఎన్నికలు హోరాహోరీగా జరిగిన నేపథ్యంలో తక్కువ మెజార్టీలతో గెలుపు ఓటములు డిసైడ్ అయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. దీంతో.. కౌంటింగ్ కీలకంగా మారనుంది. పోలింగ్ పూర్తి అయిన రెండు.. మూడు రోజులకే పలువురు అభ్యర్థులు విహారయాత్రలకు వెళ్లటం తెలిసిందే. అధినేతలు సైతం విదేశీ టూర్లకు వెళ్లారు. కౌంటింగ్ కు సమయం ముంచుకొస్తున్న నేపథ్యంలో క్యాడర్ ను సమాయుత్తం చేసుకోవటం కూడా నేతలు రంగంలోకి దిగారు. బయట ప్రాంతాల్లో ఉన్న వారిని కౌంటింగ్ కు ఒకట్రెండు రోజుల ముందే రావాలని కోరుతున్నారు. పోలింగ్ వేళ అంత భారీగా కాకున్నా.. ముఖ్యమైన క్యాడర్.. కౌంటింగ్ వేళ అందుబాటులో ఉండాలని కోరుతున్నారు.

## గుంటూరులో రూ . 2.61 లక్షల నకిలీ మిర్చి విత్తనాలు స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

8.70 కిలోల కల్తీ/ నకిలీ మిర్చి విత్తనాలు ప్యాకింగ్ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు గుర్తించారు. సంస్థ యజమానిని సదరు విత్తనాలు ఏ విధంగా వచ్చినవి అని అడుగగా అతను ఏ విధమైన సమాధానం చెప్పలేదు. . విచారణలో సదరు యజమాని బెంగుళూరు నుండి కేజీ రూ. 20,000/- చొప్పున కొని, మార్కెట్ లో బాగా అమ్ముడు పోయే విధంగా ఆకర్షణీయ మైన ప్యాకెట్స్ లో ప్యాకింగ్ చేసి, కేజి. రూ. 80, 000/- నుండి రూ. 1,00,000/- వరకూ విక్రయిస్తున్నట్లు కనుగొన్నారు. ఈ విధంగా, విత్తనాలు లూజుగా కొని, ప్యాకింగ్ చేసి విక్రయించడం సీడ్స్ యాక్ట్ ప్రకారం నేరం .కావున, సంస్థ లో ఉన్న 8.70 కేజీల మిర్చి విత్తనాలు విలువ రూ. 2,61,000/- గలవిగా గుర్తించి వాటిని స్వాదీనం చేసుకున్నారు., స్టానిక వ్యవసాయ అధికారిని గుంటూరు జాయింట్ కలెక్టర్ కోర్టు లో "6 ఏ" కేసు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ ఎస్పి కె. ఈశ్వర రావు తో వ్యవసాయ అధికారి కె.రమణ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ఎం. రామచంద్రయ్య, స్థానిక వ్యవసాయ అధికారి బి.. అంజి రెడ్డి , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.. గుంటూరు జిల్లాలో ఎవరైనా నాణ్యతలేని విత్తనాలు లూజుగా కొని, ప్యాక్ చేసి అమ్ముతుంటే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ ఎస్పీ తెలిపారు.

# వాహన చోదకులకు కొత్త రూల్స్

(మొదటి పేజీ తరువాయి)

నుంది. దేశవ్యాప్తంగా ఉన్న కాలం చెల్లిన 9 లక్షల ప్రభుత్వ వాహనాలను ఇక పూర్తిగా పక్కన పెట్టేలా ఓ రూల్ అమల్లోకి తీసుకురానుంది. తద్వారా పెద్ద మొత్తంలో కాలుష్యాన్ని తగ్గించాలని భావిస్తోంది. ఓవర్ స్పీడ్‌కి రూ.1000 %-% 2 వేల వరకూ జరిమానా విధించనున్నారు. ఒకవేళ మైనర్ డ్రైవింగ్ చేస్తూ పోలీసులకు పట్టుబడితే రూ.25 వేల జరిమానా వసూలు చేయనున్నారు. అంతే కాకుండా ఆ వెహికిల్ రిజిస్ట్రేషన్నీ రద్దుచేస్తారు. ఆ మైనర్ కు పాతికేళ్లు వచ్చేంత వరకూ డ్రైవింగ్ చేయకుండా ఆంక్షలు విధిస్తారు. లైసెన్సు పొందే విషయంలో గతంలో ఉన్న డాక్యుమెంటేషన్ ప్రాసెస్‌ని పూర్తిగా తగ్గించనుంది ప్రభుత్వం. పేపర్ వర్క్ ఎక్కువగా లేకుండానే లైసెన్స్ తీసుకునేలా కొత్త రూల్స్ తీసుకురానుంది. టూవీలర్, ఫోర్ వీలర్ ఇలా ఏ వెహికిల్ కోసం లైసెన్స్ అప్లై చేస్తున్నామన్న దాన్ని బట్టి కొంత వరకూ డాక్యుమెంట్స్ సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. ఏదో ఒకటి రెండు చెకప్‌ల కోసం మాత్రం ఆర్టీవో ఆఫీస్కి వెళ్లాల్సి వస్తుంది.

కొత్త **రూల్స్** ఇవే..

జూన్ 1వ తేదీ నుంచి ప్రైవేట్ డ్రైవింగ్ స్కూల్స్ నుంచే లైసెన్సు తీసుకోవచ్చు. ఈ స్కూల్స్‌నే డ్రైవింగ్ టెస్టు నిర్వహించి లైసెన్సు ఇచ్చేలా పర్మిషన్ ఉంటుంది. అన్ని ప్రైవేట్ డ్రైవింగ్ స్కూల్స్కి ఈ రూల్ వర్తించదు. ప్రభుత్వం ఇచ్చిన ఎలిజిబిలిటీ ఆధారంగా చూస్తే ఆ స్కూల్కి కచ్చితంగా ఓ ఎకరం స్థలం ఉండాలి. ఫోర్ వీలర్స్ ట్రైనింగ్ కూడా ఇస్తే అందుకు తగ్గట్టుగా 2 ఎకరాల స్థలం కచ్చితంగా ఉండాలి. ఈ స్కూల్స్‌లో టెస్టింగ్ ఫెసిలిటీస్ అన్నీ ఉండాలి. ట్రైనర్స్కి కచ్చితంగా ఐదేళ్ల అనుభవంతో పాటు హైస్కూల్ ఎడ్యుకేషన్ పూర్తి చేసుండాలి. బయోమెట్రిక్స్తో పాటు ప్రస్తుత టెక్నాలజీపై అవగాహన ఉండాలి. లైట్ మోటార్ వెహికల్ అయితే నాలుగు వారాల్లో 29 గంటల పాటు డ్రైవింగ్లో ట్రైనింగ్ ఇవ్వాలి. అందులో 21 గంటల పాటు వెహికిల్ నడిపే విధంగా మరో 8 గంటల పాటు థియరీ క్లాసులు చెప్పే విధంగా ప్లాన్ చేసుకోవాలి. ఇక హెవీ మోటర్ వెహికల్ అయితే 31 గంటల పాటు ప్రాక్టికల్ ట్రైనింగ్ తప్పనిసరి. 8 గంటల పాటు థియరీ క్లాస్లు చెప్పాలి. మొత్తం 6 వారాల్లో ఈ ట్రైనింగ్ పూర్తవ్వాలి. ఈ అర్హతలున్న డ్రైవింగ్ స్కూల్ ఓనర్స్ https://parivahan.gov.in ద్వారా అప్లికేషన్ పెట్టుకోవచ్చు.

## నేటి నుంచి శ్రీ మహంకాళి
# అమ్మవారి వార్షికోత్సవాలు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం లోని కంఠంరాజు కొండూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి 47వ ప్రతిష్ఠ వార్షికోత్సవములు క్రోధినామ సంవత్సర వైశాఖ బహుళ పంచమి ఆదివారం నుండి. ప్రారంభం కానున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి డిసిహెచ్ వెంకటరెడ్డి తెలిపారు .ఆదివారం నుండి గురువారం వరకు. అత్యంత వైభవముగా జరుపబడుచున్నట్లుగా ఆలయ ఈవో తెలిపారు. ఆదివారం నాడు శ్రీ లక్ష్మీదేవి అలంకారంలోనూ సోమవారం శ్రీ సరస్వతీదేవి గా మంగళవారం శ్రీ రాజరాజేశ్వరి దేవిగా బుధవారం శ్రీ ధనలక్ష్మి దేవిగా గురువారం శ్రీ గాయత్రీ దేవిగా శ్రీ మహంకాళి అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు. 30వ తేదీ గురువారం సాయంత్రం శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారు విశేషఅలంకారంతో చిలువూరు కంఠమరాజు కొండూరు మంచి కల పూడి మీదుగా సన్నాయి మేళం లతో గ్రామోత్సవ కార్యక్రమం జరుగునున్నట్లు ఆలయ ఈవో వెంకటరెడ్డి తెలిపారు. భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాల సేకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ఈవో డిసిహెచ్ వెంకటరెడ్డి ఆలయ ఫౌండర్ ట్రస్ట్ దేవ్ భక్తుని రంగప్రసాద్ లు తెలిపారు.

## ఘనంగా మాదాల రంగారావు జయంతి



**పొన్నూరు మేజర్ న్యూస్ :** కళ కళ కోసం కాదు,కళ ప్రజల కోసం అని నమ్మి ప్రజాకళ లు ప్రజలకే అంకితం కావాలని ప్రజలను చైతన్య పరచాలని తన జీవితం అంతా ప్రజాకళ లకే అంకితం చేసిన గొప్ప నటుడు, దర్శకుడు, మరియు నిర్మాత మాదాల.రంగారావు అని ఆంధ్ర ప్రదేశ్ ప్రజా నాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరే టి రామారావు అన్నారు. మాదాల రంగారావు 76వ జయంతి సందర్భముగా పొన్నూరు సిపిఐ కార్యాలయం వద్ద మాదాల. రంగారావు 76వ జయంతి కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు. కార్మికుల సమస్యలను, రైతుల సమస్యలను ఇతి వృత్తం తీసుకొని అనేక చిత్రాలను నిర్మించిన విప్లవనటుడు, రెడ్ స్టార్ మాదాలరంగారావు అని, తెలుగు సినిమా పరిశ్రమ లో వెండితెర పై కమ్యూనిస్టుపార్టీ పతాకాన్ని ఎగుర వేసిన గొప్ప నటుడు మాదాలరంగారావు అని అన్నారు.ఈకార్యక్రమంలో ప్రజా నాట్యమండలి పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు జంపని గోవిందరాజు అధ్యక్షత వహించగా గేయరచయిత దేవరకొండ శ్రీనివాస్, చైతన్య, ఏడుకొండలు, వలీ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## సాయిశృతి మ్యూజిక్ అకాడమీ
# వార్షికోత్సవ వేడుకలు

**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్**




స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం పద్మావతి కళావేదికపై సాయి శృతి మ్యూజిక్ అకాడమీ 37వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. తెలుత ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంగీత విద్వాంసులు ఆర్. ప్రేమ్ కుమార్ శిష్యబృందం గాత్ర, వీణా, వేణువు, మాండోలిన్, తబల, మృదంగం, డోలక్, కీబోర్డు, హార్మోనియం, వయోలిన్, గిటార్, డ్రమ్స్ వాయిద్యాలపై పలు కీర్తనలను వాయించారు. కార్యక్రమానికి వల్లూరి కృష్ణకిషోర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

# 31 లోపు కౌంటింగ్ ఏజెంట్ల వివరాలు ఇవ్వాలి

### అభ్యర్థులను కోరిన కమిషనర్ కీర్తి చేకూరి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపుకు హాజరయ్యే ఏజెంట్ల వివరాలు ఈ నెల 31లోపు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందించాలని తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగర కమిషనర్ కీర్తి చేకూరి ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులకు తెలిపారు. శనివారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో జూన్ 4,2024న జరగనున్న ఓట్ల లెక్కింపు పై గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పోటీ చేసిన అభ్యర్థులు, ఏజంట్లతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ఓ & కమిషనర్ మాట్లాడుతూ, జూన్ 4న ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు జరుగుతుందని, ఓట్ల లెక్కింపు సజావుగా జరగడానికి అభ్యర్థులు, ఏజెంట్లు సహకరించాలన్నారు. లెక్కింపు కేంద్రానికి హాజరయ్యే ఏజంట్లు తగిన వివరాలతో ఈ నెల 31లోపు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో వివరాలు ఇవ్వాలన్నారు. ఏజంట్లు తప్పనిసరిగా ఎన్నికల సంఘం నిబంధనలు పాటించాలని, గుర్తింపు కార్డ్ తెచ్చుకోవాలన్నారు. లెక్కింపు కేంద్రంలోనికి ఎవ్వరికీ సెల్ ఫోన్ అనుమతి ఉండదని, కేంద్రం పరిసరాల్లో ఏర్పాటు చేసిన సెల్ ఫోన్ డిపాజిట్ కేంద్రంలో డిపాజిట్ చేయవచ్చని పేర్కొన్నారు. జూన్ 3వ తేదీన ఆర్ఓ కార్యాలయంలోని స్ట్రాంగ్ రూమ్ ల్ ఓ భద్రపరిచిన పోస్టల్ బ్యాలెట్ ఓట్లను యూనివర్సిటీలోని స్ట్రాంగ్ రూమ్ కి తరలిస్తామని, 4వ తేదీ ఉదయం 5 గంటలకు లెక్కింపు సిబ్బందిని టేబుల్స్ వారీగా ర్యాండమైజేషన్ మేరకు కేటాయింపు జరుగుతుందని, అభ్యర్థులు, ఏజంట్లు ఆ సమయానికి రావచ్చని, 6 గంటలకు స్ట్రాంగ్ రూమ్ ఓపెన్ చేస్తామని తెలిపారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్, 8:30 గంటలకు ఈవిఎంల లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు. లెక్కింపు కేంద్రంలో ఈవిఎంల లెక్కింపుకు 14, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుకు 4 టేబుల్స్ ఏర్పాటు చేశామని, లెక్కింపు ప్రక్రియ అంతా సిసి కెమెరాల ద్వారా రికార్డ్ చేయబడుతుందన్నారు. సమావేశ ంలో ఏఆర్ఓలు వెంకట లక్ష్మి, ప్రదీప్ కుమార్, భీమరాజు, సూపరింటెంట్ పద్మనాభరావు, తూర్పు నియోజక వర్గంలో పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి గుడిలో అన్నదానం

### కార్యక్రమంలో పాల్గొన్న మొహమ్మద్ నసీర్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** శనివారం నాజ్ సెంటర్‌లోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయస్వామి మాల ధరించిన స్వాములకు మరియు భక్తుల కోసం ఏర్పాటుచేసిన అన్నప్రసాదం కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్ పాల్గొన్నారు స్వాములు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం నసీర్ మాట్లాడుతూ నాజ్ సెంటర్ లో ని ఆంజనేయస్వామి ఆలయం గుంటూరు



ప్రాంతంలో ఎంతో ప్రసిద్ధి చెందిందని ఆలయం చుట్టుపక్కల నుండి వేల సంఖ్యలో భక్తులు ఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకుంటారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే రానున్న రోజుల్లో ఆంజనేయ స్వామి ఆలయం మరింత అభివృద్ధి చేసి గుంటూరు తూర్పు నియోజకవర్గం లో ప్రసిద్ధి పుణ్యక్షేత్రం చేస్తానన్నారు. ఆంజనేయస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలందరిపై ఉండి సుఖశాంతులతో ఆనందంగా ఉండేలా చూడాలని స్వామి ని ప్రార్థించానన్నారు. ఈ కార్యక్ర మంలో కొనకళ్ల సత్యం,చాపల నాగేశ్వ రావు, మల్లంపూడి శ్రీనివాస్, గుడిమెట్ల దయారత్నం, గజ్జెల్లి అంకా రావు, తిరువూరు బాబ్జి, సముద్రాల గణేష్, సాయి పవన్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సమ్మర్ క్యాంప్‌లో విద్యార్థులు

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు బృందావన గార్డెన్స్ లోని బాలల గ్రంథాలయం నందు మే 15 నుంచి ప్రారంభమైన గ్రంథాలయ సమ్మర్ క్యాంప్ కొనసాగుతోంది. బాలబాలికలు ఎంతో



ఉత్సాహంగా ఆసక్తిగా సమ్మర్ క్యాంపులో పాల్గొంటున్నారు. 6 నుండి 10 తరగతి చదువుతున్న విద్యార్థులకు కథలు చదవడం,కథలు చెప్పటం, సొంత కథలు రాయటం, డ్రాయింగ్,స్పోకెన్ ఇంగ్లీష్,పేపర్ క్రాఫ్ట్ ఇతర అంశాలపై ఈ సమ్మర్ క్యాంపు నందు ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు ప్రతివారం విద్యార్థిని విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం గావిస్తున్నారు. గ్రంథాలయ అధికారి బి.శకుంతల,గ్రంథాలయ సిబ్బందిపి.కోటేశ్వరి,సిహెచ్. లక్ష్మి, తదితరులు పూర్తిస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు.

## బైపాస్ మద్యం దుకాణంలో లక్షా 50 వేల నగదు మాయం

**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ :** మంగళగిరి బైపాస్ సర్వీస్ రోడ్డు పై గల మద్యం దుకాణంలో లక్ష యాభై వేలు నగదు మాయం అయినట్లు పట్టణ పోలీసులకు ఫిర్యాదు అందింది. శుక్రవారం రాత్రి మద్యం దుకాణానికి సంబంధించిన వారు తాళాలు వేసి ఇంటికి వెళ్లారు.అయితే శనివారం ఉదయం వెళ్లి చూడగా మద్యం దుకాణ షెటర్ పగులగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసినట్లు గుర్తించారు. అలాగే మంగళగిరి వీవర్స్ కాలనీ 8వ లైన్ వద్ద ఇండియన్ బ్యాంకు సమీపంలో ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణంలో మరో దొంగతనం జరిగినట్లు, అందులోని నగదు మాయం అయినట్లు తెలుస్తోంది. ఈ విషయమై మద్యం దుకాణానికి సంబంధించిన వారు శనివారం పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు సమాచారం. కాగా దొంగతనం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. విచారణలో అసలు నిజాలు బట్టబయలు అయ్యే అవకాశా లున్నాయనే వాదనలు లేకపోలేదు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రౌడీషీటర్ల కదలికలపై నిఘా: సీఐ



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు కౌంటింగ్ సందర్భంగా రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు నల్లపాడు స్టేషన్ సిఐ సురేష్ కుమార్ శనివారం తెలిపారు. ఎన్నికల ఫలితాల విడుదల రోజు.. ఆ తరువాత రౌడీషీటర్ కదలికలు ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర, జిల్లా అధికారుల ఆదేశాలతో వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించినారు. చట్టాన్ని అతిక్రమిస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రశాంత వాతావరణం ఉండాలని ...ఎవరైనా దాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవని సూచించారు. కౌంటింగ్ ముందు రోజు, కౌంటింగ్ పూర్తి అయిన తరువాత రోజు ఎక్కడైనా రౌడీషీటర్ కదలికలు కనిపిస్తే సహించేది లేదని సీఐ ఈ సందర్భంగా హెచ్చరించారు.

# అంగరంగ వైభవంగా గురూజీ జన్మదిన వేడుకలు





వినుకొండ, మేజర్‌న్యూస్

మండలంలోని విటంరాజు పల్లి గ్రామం వద్దగల సాయి బృందావనం(చిన్న షిరిడి) అఖండ జ్యోతి ప్రదాత పూజ శ్రీ హిమాలయ గురుదేవుల జన్మదిన వేడుకలు శనివారం ఉదయం ఏడు గంటలకు సాయిబాబా మూలవిరాట్ విగ్రహానికి అభిషేకములు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు పూజ శ్రీ హిమాలయ గురుదేవులకు మంగళ స్నానములు భక్తులు చేయించి పాదపూజ పుష్పాభిషేకము కార్యక్రమములు నిర్వహించి మరియు 11 గంటల నుండి ఆయుష్ హెూమం కార్యక్రమం మధ్యాహ్నం ఒంటి గంటకు మహా పూర్ణాహుతి కార్యక్రమం అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు పాల్గొని గురూజీకి పూల కిరీటం అలంకరించారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు భారీ స్థాయిలో మహిళా భక్తులు గురూజీ శిష్యులు పాల్గొని గురూజీని సన్మానించారు శాంతి ఆశ్రమ ట్రస్ట్ నిర్వాహకులు పెండ్యాల. వెంకట మోహన్ రావు కనిగండ్ల. కోటేశ్వరరావు పెండ్యాల. పుల్లారావు కొప్పు రావూరి. సుధాకర్ పి. కాశి పి. సురేష్ దొగిపర్తి. స్వామి ముని రెడ్డి తెలిపారు.

## వీఆర్వో కుక్క ముడి ఏసురత్నం గుండెపోటుతో మృతి



వినుకొండ, మేజర్‌న్యూస్

మండలం పరిధిలోని ఉప్పరపాలెం గ్రామ వీఆర్వో గా పని చేస్తున్న యేసు రత్నం స్వగ్రామమైన పానకాల పాలెం లో శుక్రవారం రాత్రిగుండెపోటుతో మృతి చెందారు. యేసు రత్నం కు భార్య కుమార్తె ఇద్దరు కుమారులు ఉన్నారు.

## ట్రస్ట్ ఉచిత అడ్మిషన్లకు గడువు పొడిగింపు

సత్తెనపల్లి, మేజర్‌న్యూస్

శ్రీ సనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమం ట్రస్ట్ ద్వారా ఇంటర్ మీడియట్ నందు పదవ తరగతిలో 400 మార్కులు దాటిన విద్యార్థులకు పూర్తి ఉచిత విద్య ను అందించనున్నట్లు ఆశ్రమ వంశ పారంపర్యం ధర్మకర్త చింతాడ లలితాంబ మాతాజీ శనివారం తెలిపారు.ట్రస్ట్ కళాశాల ద్వారా కాలేజ్ ఫీజు, టెక్ట్, వ్రాత పుస్తకములు,బస్, హాస్టల్ వసతి అందించనున్నట్లు ఆమె తెలిపారు .ఈ విద్యా సంవత్సరం కూడా ఇంటర్ లో యం పి.సి, బై.పీ.సి, సీఈసీ, యం.ఈ.సి గ్రుపులలో 25 మంది బాల బాలికలకు పూర్తి ఉచిత విద్య అందించేందుకు నిర్ణయించామన్నారు.కుల, మత ప్రాధాన్యత లేకుండా ఎవరైనా ఉచిత ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవచ్చునని ఆమె తెలిపారు.గత ముఫై సంవత్సరాలుగా ఈ ఉచిత విద్యా పథకాన్ని ఆశ్రమం కొనసాగిస్తున్నదన్నారు. పేద విద్యార్థులకు ఉపయోగ పడుతుందనీ అవసరమైన వారు తమ దరఖాస్తు లను జూన్ 5 వ తేదీ లోగా శ్రీ సనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమం,గుంటూరు రోడ్ ,సత్తెనపల్లి,పల్నాడు జిల్లా అనే చిరునామాకు పంపాలని ఆమె కోరారు.తల్లితండ్రులవినతిమేరకు గడువుపొడిగించినట్లు ఆమె తెలిపారు.ఎంపికైన విద్యార్థులకు వేరు వేరుగా తరగతులు హాస్టల్ వసతి ఉంటుందన్నారు.పూర్తి వివరాలకు 9440383782, 9491300312 నంబర్ లను సంప్రదించాలని కోరారు.

## పురుగుమందుల షాపులపై తనిఖీలు నిర్వహించిన అధికారులు

దాచేపల్లి, మేజర్‌న్యూస్

గుంటూరు జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు , స్థానిక వ్యవసాయ అధికారులు సంయుక్తంగా దాచేపల్లి నగర పంచాయతీలోని విత్తనాలు, పురుగుమందుల షాపులపై , శుక్రవారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో సాక్షి గణపతి పెస్టిసైడ్స్ నందు సోర్స్ ఆఫ్ సర్టిఫికెట్ లేకుండా విత్తనాలు అమ్మకాలు జరుపుతున్నారు. ఆ విధంగా అమ్మట విత్తన చట్టం-1983 ప్రకారం నేరం కనుక షాపులో ఉన్న 240 ప్యాకెట్ల హైబ్రిడ్ పత్తి విత్తనాలను , వాటి యొక్క విలువ 2,07,360/- రూపాయలు వెల కల్గిన వాటి అమ్మకాలు నిలుపుదల చేసినారు. అదేవిధంగా వరసిద్ధి వినాయక ఫర్టిలైజర్స్ నందు ప్రిన్సిపల్ సర్టిఫికెట్ లేకుండా 60 ప్యాకెట్ల పురుగుమందుల ప్యాకెట్లను వాటి యొక్క విలువ 1,25,160/- రూపాయలు కలిగిన పురుగుమందుల అమ్మకాలు నిలుపుదల చేసినారు. ఇక ముందు కూడా ఎటువంటి అనుమతి లేని విత్తనాలు, పురుగుమందులు అమ్మినచో కఠినమైన , చట్టపరమైన చర్యలు



తీసుకుంటామని వారు హెచ్చరించారు.ఈ తనిఖీలలో అగ్రికల్చర్ ఆఫీసర్ రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ కె రమణ కుమార్ , సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అధికారి యం. రామచంద్రయ్య , పాల్గొనడం జరిగింది..

## ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మీరు ఎప్పుడు వస్తారు?

### అర్చకులు జీతాలు చెల్లించండి

రెంటచింతల, మేజర్‌న్యూస్

మండల కేంద్రమైన రెంటచింతల మండలానికి దేవదాయ ధర్మదాయ శాఖకు చెందిన మండల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఈ మండలానికి ఇంచార్జ్ ఈవోగా నెమలిరెడ్డి నవంబర్ నెలలో ఇన్చార్జి ఇ.ఓ గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. కానీ వారు నేటి నుండి ఇప్పటివరకు రెంటచింతల ఆఫీసుకు వచ్చిన దాఖలాలు చాలా తక్కువ అని చెప్పవచ్చు .మండలంలోని సత్రశాల లో వున్న అర్చకునికి 6నెలలుగాను,ఆంజనేయస్వామి ఆలయ అర్చకునికి ఆరునెలలుగాను నెలసరి జీతాలు ఇంతవరకు ఇచ్చి దాఖలాలు లేవు ఆ అర్చకుల కుటుంబాలు ఏ విధంగా పోషింపబడతాయని భావిస్తున్నారో వారే గ్రహించుకోవాలి. ప్రజలకు దేవాదాయ శాఖ మీద ఒక విధమైన విరక్తి కలగటానికి ఇటువంటి విధానాలు కూడా ఒక కారణమే. అర్చకాః సాక్షాత్ విష్ణుస్వరూపాః అని పెద్దలు చెప్పినట్లుగా, అలాంటిభగవత్ స్వరూపమైన అర్చకులను నెలసరి జీతాలు ఇవ్వకుండా ఇలా హింసించటం ఏ మేరకు సమంజసము అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మే నెల పూర్తి అవుతున్నప్పటికీ దేవాదాయ శాఖకు చెందిన అర్చక మాన్యాలకు వేలంపాటలు నిర్వహించటం కానీ ,కవులు నిర్ధారణ చేయడం గానీ ,ఇప్పటివరకు ఏ పని జరిగి ఉండలేదు. మరోవైపు నుంచి వాతావరణ శాఖవారు రుతుపవనాల ప్రవేశం జరుగుతుందని చెబుతున్నప్పటికీ మాన్యాలపై చర్యలు లేకపోవడంతో పంట పొలాలు బీడుపడే పరిస్థితి ఏర్పడింది. అయినప్పటికీ ఉన్నతాధికారులు మౌనం వహిస్తే అదిసమాజానికేచేటుఅవుతుందని భావిస్తున్నారు. ఇప్పటివరకు జిల్లాలో రెంటచింతల దేవదాయశాఖ పై ఎటువంటి మచ్చలేదు .కానీ నేడు ఆ పరిస్థితి నెలకొనటంతో అర్చక స్వాములందరూ తీవ్రమైన క్షోభకు గురి అవుతున్నారు. కావున తక్షణమే సంబంధిత అధికారులు దీనిపై చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# అవభృద స్నపనతో బ్రహ్మోత్సవాలు ముగింపు

దాచేపల్లి, మేజర్‌న్యూస్

మట్టపల్లి రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేతుడైన శ్రీలక్ష్మి నృసింహుని బ్రహ్మోత్సవాలు శనివారం తో ముగిసి న్నాయి . పరమాత్మ సుదర్శన స్వామి ని ముందుచుకోని పుష్కరిణిలో తీర్థమాడుటే చక్రస్నానం దీనినే చక్రతీర్థం కూడా అంటారు . బ్రహ్మోత్సవం ము అంటే యజ్ఞం పూర్తిగానే అవభృద స్నానం చేయాలి భృదం అంటే బరువు అవ అంటే దించుకోవటం ఇన్ని రోజులు యజ్ఞం నిర్వహించి అలసిపోయినవాళ్ళు ఆ అలసట బరువును స్నానంతో ముగించుకుంటారు . యజ్ఞం లో పాల్గొనని వారు కూడా అవభృధం లో పాల్గొంటే యజ్ఞం ఫలితం వస్తుంది అన్ని శాస్త్ర నిర్వచనం ఉదయం ప్రాతఃకాలర్చన పూజలు నిర్వహించిన తర్వాత చక్ర ఆళ్వార్ సుదర్శన స్వామి వారి షోడశోపచారాలతో చక్రతీర్థం కు సన్నాహాలు చేసారు . అర్చకస్వాములు మంగవాయిద్యాలతో , వసంత చల్లుకుంటూ పవిత్ర




కృష్ణానది పుష్కరిణిలో సుదర్శన స్వామి వారికి తిరుమంజనం పూజాది కార్యక్రమాలు చేపట్టారు . అనంతరం సుదర్శన చక్రత్తాళ్వరుకు పుష్కరిణిలో పవిత్ర పుణ్య స్నానాలు చేసారు , భక్తులు అధిక సంఖ్యలో పుణ్య స్నానాలు ఆచరిచారు పూర్ణహుతి దోపు ఉత్సవం ధ్వజావరోహణం తో బ్రహ్మోత్సవాలు పూర్తి అయిన్నాయి . ఈకార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ అలయ అర్చక బృందం ఆలయ అధికారులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు .

# ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్ రెడ్డి నీతి మాలిన చర్యను ఖండిస్తున్నాం

- దళితుల భూమిని అప్పనంగా సీఎస్ కుమారుడికి కట్టబెట్టేందుకే జీవో నెం.596 విడుదల చేసిన సీఎస్
- దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నట్లు ఈ ప్రభుత్వంలో సీఎస్ కుమారుడి భూదోపిడి ఉన్నది
- ఎన్నికల కమిషన్ వెంటనే జవహార్ రెడ్డి పాస్ పోర్టును సీజ్ చేసి, ఎయిర్ పోర్టులన్నిటినీ అలెర్ట్ చేసి అతనిపై నిరంతర ఇంటెలిజెన్స్ నిఘా పెట్టాలి
- సిబిఐ దర్యాప్తుకు ఆదేశించి విశాఖపట్టణం భూభాగోతాలపై విస్తృత విచారణ జరిపించాలి
- తెదేపా సీనియర్ నేత వర్ల రామయ్య



పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో దొంగలు, దొంగలు ఊర్లు పంచుకున్నట్లుగా జగన్ రెడ్డి గ్యాంగ్ పేదల భూములను దోచుకొని, పంచుకుంటు న్నారు. విశాఖలో దళితుల అసైన్డ్ భూములను సీఎస్ జవహార్ రెడ్డి కుమారుడు మింగాలని ప్రయత్నించడం మహాఘోరం. పేదవాడి భూమిని కొట్టేయడమే సీఎస్ జవహార్ రెడ్డి చట్టమా? సుమారు రూ.4 వేల కోట్లు విలువగల 800 ఎకరాల అసైన్డ్ భూముని తన కుమారిడికి అప్పనంగా కట్టబెట్టేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్ రెడ్డి జివో నెం.596 విడుదల చేయ డం ఘోరాతిఘోరం. రాష్ట్రంలోని ఐఎఎస్, అధికారులకు ఆదర్శంగా నిలబడాల్సిన సీఎసే బరితెగించి భూభకాసు రుని వేషం వేస్తే రాష్ట్రంలో న్యాయం చేసేదెవరు? అన్యాయం జరుగుతుందయ్యా... మాకు న్యాయం చెయ్యండి అని ఎవరినైతే వేడుకుంటామో అతనే అన్యాయాలు చేస్తుంటే ఇంకెవరికి చెప్పాలో అర్థం కావడం లేదు. పేదవారు, ఆకలి మంటతో ఉన్నారు కాబట్టి వారి ఇంటికి వెళ్ళి పెన్షన్ పంపిణీ చేయండని సీఎస్ జవహార్ రెడ్డిని మేము వేడుకున్నా... చస్తే చావనివ్వండి అన్నట్లు నిర్లక్షంగా సమాధానం చెప్పారు. పేద ప్రజల ఉసురుపోసుకోవడం వలనే సీఎస్ జవహార్ రెడ్డి భూభాగోతం బయటపడింది. ఇలా ఐఏఎస్ ,ఐపీఎస్, అధికారులే దొంగతనాలు చేస్తే ఇక న్యాయం కోసం ప్రజలు ఎవరి కాళ్లు పట్టుకోవాలి? ఉత్తరాంధ్రలో దాదాపు 60% భూములను కడప వాళ్లే కొట్టేశారు. కడప వాళ్లకి ఇక్కడ పనేంటని మంత్రి ధర్మాన కూడా అన్నారు.పేద దళితులు(మాల, మాదిగలు) జీవనోపాధి కోసం ప్రభుత్వమిచ్చిన అసైన్డ్ భూములను మదించిన ఏనుగుల్లాంటి ఇటువంటి అధికారులు, వారి అండతో రాజకీయ నాయకులు కొట్టేయడం దుర్మార్గం, పాపం కూడా. గతంలో కూడా ఈనాటి ముఖ్యమంత్రి తండ్రి, తాత కూడా వేలాది ఎకరాల దళితుల భూములు దిగమింగి, సాక్షాత్తు శాసనసభలోనే అంగీకరించిన విషయం కూడా మనం చూశాం. దళితుల భూములు కొనకూడదు, ఆక్రమించకూడదు అని చట్టాలున్నా ఎంతోమంది అధికారులు, బరితెగించిన రాజకీయ పెద్దలు, డబ్బు మదంతో కొట్టుమిట్టాడుతున్న వారు దళితుల భూములను, వారి అవసరాలను ఆసరాగా తీసుకొని కొద్దో గొప్పో ధనాన్ని వాళ్ల ముఖాన కొట్టి... కోట్లు విలువు చేసే అసైన్డ్ భూములను దోచేశారు. ఆ దళితులు మాత్రం భూమి లేని పేదవారిగా మునుపటి స్థితిలోనే మ్రగ్గుతున్నారు. ఆదివారం చంద్రబాబు ముఖ్యమంత్రిగా పదివి చేపట్టిన వెంటనే అధికారాన్ని ఉపయోగించుకొని, దళితుల భూములను దండుకొని, వారికి అన్యాయం చేస్తున్న సీఎస్ జవహార్ రెడ్డి, వారు కుమారుల్లాంటి ఘరానా పెద్దలను వదలకుండా శిక్షించి, వారి వద్ద నుండి అసైన్డ్ భూములు స్వాధీనం చేసుకొని, రాష్ట్రంలోని పేదవారికి పంచాలని, అవసరమైతే అసైన్డ్ భూములను కొట్టేసిన భూబకాసురులపై 'ఒక కమిషన్' వేయాలని కూడా మా అధినేతను కోరుతాం.సీఎస్ జవహార్ రెడ్డి ఈ రోజు నుండి ఏ ఫైల్ చూడకుండా, ముఖ్యంగా భూ వ్యవహారలకు చెందిన ఫైల్స్ చూడకుండా ఎన్నికల సంఘం కంట్రోల్ చేయాలి. విశాఖకు చెందిన ఏ అధికారి కూడా ఆయనను కలవకుండా నిరోధించాలి. దేశంలోని అన్ని ఎయిర్ పోర్టులను అలెర్ట్ చేసి సీఎస్ జవహార్ రెడ్డి విదేశాలకు పోకుండా పాస్ పోర్ట్‌ను స్వాధీన పరుచుకోవాలి.

ఆయన కదలికలపై 'సరైన' నిరంతర ఇంటెలిజెన్స్ నిఘా పెట్టాలి. భూభాగోతంపై కేంద్ర ఎన్నికల సంఘం స్పందించి, సిబిఐ దర్యాప్తుకు ఆదేశించి, ఈ కేసులో పూర్తి నిజానిజాలు బయటకుతీయాలి. దీనిలోని భూ కబ్జాదారులపైన, భూ దొంగలపైన కఠిన చర్యలు తీసుకోవాలి. జవహార్ రెడ్డి రిటైర్ కాకముమునుపే విచారణ పూర్తి చేయాలి. శుప్త చేతనావస్థలో సీఎస్‌ను పెట్టి, ఆయనను విచారించి, ఆయన భూభాగోతాలను ప్రజలకు తెలియజేయాలి. గత ఐదేళ్లుగా విశాఖ, విజయనగరం జిల్లాల్లో జరిగిన భూ క్రయ విక్రయాలపై కూడా 'మరో కమిషన్' వేసి విచారణ జరిపించాలని చంద్రబాబును కోరుతాం అని వర్ల రామయ్య, తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు తెలిపారు.

## మండల గ్రామాల్లోని ప్రజల కదలికలపై నిఘా ఎస్సై బి .మహేంద్ర



దుగ్గిరాల, మేజర్ న్యూస్

రాష్ట్ర జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండల గ్రామాల ప్రజలపై నిగా ఉం టుందని ఎస్ఐ బి మహేంద్ర అన్నారు. ఎన్నికల ఫలితాల విడుదల రోజు ఆ తదు పరి రోజుల్లో ఎవరైనా గొడవల కుఅల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ మహేంద్ర హెచ్చరికలు జారీ చేశారు. గ్రామాల్లో అలజడులు సృష్టిస్తే చట్టప్ర కారం చర్యలు తీసుకు ంటామని అన్నారు. మండలగ్రామాల్లోని ప్ర జలు ప్రశాంత వాతావరణం లో ఉండేందుకు గ్రామాల్లో సమావేశాలు నిర్వహించామని దీనికి భిన్నంగా అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేసినట్లు ఎస్సై బి మహేంద్ర అన్నారు. మండల గ్రామాల లో ఎప్పటికప్పుడు పరిస్థితిని పసిగట్టేందుకు గ్రామాల్లో ముమ్మరంగా పర్యటించడం జరుగుతుందని ప్రజలందరూ శాంతి యుతంగా ఉండాలని .ఎస్సై బి. మహేంద్ర అన్నారు.

## తాడిబోయిన కోటేశ్వరరావు కు నివాళి



పెదకాకాని మేజర్‌న్యూస్

పొన్నూరు నియోజకవర్గ పెద కాకాని మండలం, వెంక టకృష్ణాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి గ్రామ స్థాయి నుండి మండల స్థాయిలో బలోపేతం అయ్యేం దుకు తీవ్రంగా కృషి చేసిన సీనియర్ నాయకుడు తాడిబో యిన కోటేశ్వరరావు అనారో గ్యంతో బాధపడుతూ శు క్రవారం సాయంత్రం చికిత్స పొందుతూ మరణించినారు ఈ విషయం తెలుసుకున్న పొన్నూరు నియోజకవర్గం తెలుగుదేశం జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ శనివారం తాడిబోయిన కోటేశ్వరరావు పార్థివ దేవాన్ని సందర్శించి ఘన నివా ళలు అర్పించారు వారి కుటుంబ సభ్యలను ఓదార్చి తన ప్రగాఢ సంతాపం తెలియచేసి పార్టీ ఎల్లపుడు అండగా ఉంటుంది అని భరోసా కల్పంచ్చినారు. అనంతరం కోటేశ్వరరావు అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం,జనసేన పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విత్తనాల షాపులను తనిఖీ చేసిన ఏవో పాపకుమారి

దాచేపల్లి, మేజర్‌న్యూస్

మండలంలోని విత్తనాల షాపులను శనివారం మండల వ్యవసాయ అధికారి డి.పాపకుమారి అతనికి చేయడం జరిగింది . ఈ సందర్భంగా మాట్లాడుతూ , మండలంలో విత్తనాల షాపులలో ఎటువంటి బిజి-3 పత్తి విత్తనాలు విక్రయి ంచటం లేదని , అదే విధంగా మండలంలోని ప్రతి ఒక్క విత్తనాల షాపులను , ట్రాన్స్పోర్ట్ ఆఫీసులను విధిగా పర్యవేక్షణ చేస్తున్నామని , తెలియజేశారు . అదే విధంగా ఎవరైనా సరియైన లైసెన్సులు లేకుండా , రైతులకు విత్తనాలు అమ్మినచో విత్తన చట్టం ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని , మండలంలోని విత్తనాల షాపు యజమానులు మీరు తీసుకున్న విత్తనాలకు కంపెనీ నుంచి సోర్స్ ఆఫ్ సర్టిఫికెట్ పొందిన తరువాతనే మీరు విత్తనాలు రైతులకు విక్రయించాలని తెలిపారు . ఒకవేళ మీరు సరైన కంపెనీల నుంచి సోర్స్ ఆఫ్ సర్టిఫికెట్ లేకుండా ,విత్తనాలు విక్రయించిన యెడల విత్తన చట్టం -1983 ప్రకారం మీ మీద చర్యలు తీసుకొనడం జరుగుతుందని హెచ్చరించారు. విత్తనాల షాపు యజ మానులు రైతుకు విత్తనాల కొనుగోలు తాలూకు బిల్లును విధిగా అందించాలని , ఎక్కడైనా బిల్లులు లేకుండా , లూజ్ విత్తనాలు అమ్ముతున్న యెడల సంబంధిత వ్యవసాయ అధికారిని డి పాప కుమారి గారికి - ఫోన్ నెంబర్ 8331056950 లేదా సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీకృష్ణదేవరాయలు కి వారి ఫోన్ నెంబర్ 8331056947 వారికి కంప్లైంట్ చేయగలరని తెలిపారు.



## మంగళగిరి రూరల్ పరిధిలో రౌడీషీటర్ల కదలికలపై అనునిత్యం నిఘా

మంగళగిరి టౌన్, మేజర్‌న్యూస్



**రూరల్ ఎస్సై క్రాంతి కిరణ్**

ఎన్నికల ఫలితాల విడుదల రోజు ఆ తరువాత రోజుల్లో అయిన ఎవరైనా రౌడీషీటర్ కదలికలు ఉంటే కఠిన చర్యలు తప్పవని మంగళగిరి రూరల్ ఎస్ఐ క్రాంతి కిరణ్ హెచ్చరించారు.రాష్ట్ర, జిల్లా అధికారుల ఆదేశాలతో వారికి ఆయన ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు.చట్టప్రకారం కాకుండా అతిక్రమిస్తే వారికి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రౌడీషీటర్ కదలికలపై నిఘా ఎప్పటికప్పుడు ఉంటుందనే విషయం పరిగణలోకి ఉంచుకుని వారి దైనందిక ప్రక్రియ కొనసాగించాలని వారి ప్రవర్తన ఇతరులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు.రాబోయే రోజుల్లో మంగళగిరి రూరల్ పరిధిలో ప్రశాంత వాతావరణం ఉండాలని ఎవరైనా దాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవని మంగళగిరి రూరల్ ఎస్ఐ క్రాంతి కిరణ్ హెచ్చరించారు.కౌంటింగ్ ముందు రోజు కాని కౌంటింగ్ పూర్తైన తరువాత రోజు కాని ఎక్కడైనా రౌడీషీటర్ కదలికలు కనిపిస్తే సహించేది లేదని తెలిపారు.

## 20 వేలు ఆర్థిక సాయం చేసిన యరపతినేని



దాచేపల్లి మేజర్ న్యూస్ : దాచేపల్లి గ్రామ వాస్తవ్యులు గామాలపాడు గ్రామంలో బతుకు దెరువు కోసం టిఫిన్ హెూటల్ పెట్టుకుని జీవనం సాగిస్తున్న పేద కుటుంబానికి చెం దిన సయ్యద్ గౌస్ రెండవ కుమార్తె వివాహానికి గురజాల నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు ఉమ్మడి అభ్యర్థి ముస్లింల ఆత్మీయ బంధువు యరపతినేని శ్రీనివాసరావు 20 వేలు రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది . ముస్లింలకి ఏ కష్టం వచ్చి నా , ఆదుకుంటానని భరోసా కల్పించారు . ఆ కుటుంబ సభ్యులు యరపతినేని శ్రీని వాసరావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు నాయబ్ అబ్దుల్లా , గామలపాడు ముస్లిం యూత్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మహిళ అనుమానాస్పద మృతి

పెదకాకాని,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన పెద్దకాకానిలోని విఆర్ఓ ఆఫీసు వెనుక పంట పొలాలలో గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని పెదకాకాని పోలీసులు కనుగొన్నారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం సుమారు 27 నుంచి 35 సంవత్సరాల మధ్యలో ఉన్న మహిళ ముస్లిం సాంప్రదాయ బుర్కా ధరించి ఉన్నదని నోటి నుండి నురగ వచ్చి మరణించి ఉన్నదని స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సం ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చు రీకి తరలించినట్లు తెలిపారు పెదకాకాని విఆర్ఓ నరసింహారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# భూగోళశాస్త్రం

## APPSC, TSPSC

### గ్రూప్-1, 2, జె.ఎల్., డి.ఎల్., నెట్, స్లెట్

**1. ఆల్మట్టి ఆనకట్ట ఏ నదిపై ఉంది?**
1) గోదావరి 2) కావేరి
3) కృష్ణా 4) మహానది

**2. నాసిక్ ఏ నది ఒడ్డున ఉంది?**
1) గోమతి 2) గోదావరి
3) నర్మద 4) తపతి

**3. సాంబార్ సరస్సు రాజస్థాన్‌లోని ఏ పట్టణానికి దగ్గరలో ఉంది?**
1) భరత్‌పూర్ 2) జైపూర్
3) జోధ్‌పూర్ 4) ఉదయ్‌పూర్

**4. భారతదేశంలోని అతి పొడవైన ఉప్పునీటి సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?**
1) ఆంధ్రప్రదేశ్ 2) అస్సాం
3) మధ్యప్రదేశ్ 4) ఒడిశా

**5. ఇండియా, బంగ్లాదేశ్‌లలో ప్రవహించే నది?**
1) గోదావరి 2) గంగా
3) మహానది 4) బ్రహ్మపుత్ర

**6. కృష్ణానది పుట్టుక?**
1) నాసిక్ 2) గంగోత్రి
3) మహాబలేశ్వర్ 4) మహాబలిపురం

**7. ఏ నది పశ్చిమం వైపు ప్రవహిస్తూ అరేబియా సముద్రంలో కలుస్తుంది?**
1) గంగ 2) నర్మద
3) మహానది 4) గోదావరి

**8. దాల్ సరస్సు ఉన్న ప్రాంతం?**
1) ఉత్తరాఖండ్ 2) పశ్చిమబెంగాల్
3) జమ్మూ&కాశ్మీర్ 4) అరుణాచల్‌ప్రదేశ్

**9. ఈ క్రింది వానిలో ఏ నది అమర్ కంటక్ నుండి మొదలవుతుంది?**
1) దామోదర్ నది 2) నర్మద నది
3) మహానది 4) తపతి

**10. గాంధీసాగర్ డామ్ క్రింది వానిలో దేనిలో భాగం?**
1) చంబల్ ప్రాజెక్టు 2) కోసి ప్రాజెక్టు
3) దామోదర్ వ్యాలీ ప్రాజెక్టు 4) భాక్రానంగల్ ప్రాజెక్టు

**11. సూరత్ పట్టణం ఏ నది ఒడ్డున ఉంది?**
1) యమున 2) తపతి
3) గోదావరి 4) మహానది

**12. సముద్ర తీరప్రాంతం ఎక్కువగా ఉన్న రాష్ట్రం**
1) గుజరాత్ 2) కేరళ
3) ఒడిశా 4) మహారాష్ట్ర

**13. దక్షిణ భారతదేశంలో అత్యంత పొడవైన నది?**
1) కృష్ణా 2) పెన్నా
3) గోదావరి 4) మంజీర

**14. స్వర్ణముఖి దేనికి ఉపనది?**
1) నాగావళి 2) కృష్ణా
3) గోదావరి 4) వేదవతి

**15. జోగ్ జలపాతం ఉన్న రాష్ట్రం?**
1) కర్ణాటక 2) ఒడిశా
3) కేరళ 4) సిక్కిం

**16. తుంగభద్ర బహుళార్ధ సాధక ప్రాజెక్టులో ఏ రెండు రాష్ట్రాల భాగస్వామ్యం ఉంది?**
1) ఆంధ్రప్రదేశ్-మధ్యప్రదేశ్
2) ఒడిశా-ఆంధ్రప్రదేశ్
3) ఆంధ్రప్రదేశ్-కర్ణాటక
4) తమిళనాడు-ఆంధ్రప్రదేశ్

**17. రాజస్థాన్‌లోని సాంబార్ సరస్సు దేనికి ఉదాహరణ?**
1) మేటియోరిక్ సరస్సు 2) బోల్సన్
3) బ్లో అవుట్ 4) గ్రెల్సన్

**18. భారతదేశంలో అతి పెద్ద మంచినీటి సరస్సు?**
1) పులికాట్ 2) ఉలార్
3) కొల్లేరు 4) వెంబానాడ్

**19. తూర్పు నుండి పడమర వైపు ప్రవహించు నది?**
1) తపతి 2) కావేరి
3) కృష్ణా 4) మహానది

**20. చిత్రావతి నది దేనికి ఉపనది?**
1) పెన్నా 2) గోదావరి
3) కృష్ణా 4) మహానది

**21. మధ్యప్రదేశ్‌లోని పన్నా నేషనల్ పార్కు గుండా ప్రవహించే నది?**
1) నర్మద 2) తపతి
3) కెన్ 4) సట్లెజ్

**22. ఈ క్రింది నదులలో హిమాలయాల కన్నా ప్రాచీనమైనది ఏది?**
1) గంగ 2) బ్రహ్మపుత్ర
3) యమున 4) కోసి

**23. ఏ రాష్ట్రంలో కావేరి అత్యంత పొడవైన నది?**
1) కేరళ 2) తమిళనాడు
3) మధ్యప్రదేశ్ 4) ఆంధ్రప్రదేశ్



## సరస్సు అడుగున ఉన్న గాలి బుడగ పైకి లేచినపుడు ఏమవుతుంది....?

**24. బ్రహ్మపుత్ర నదిని క్రింది వాటిలో ఏ పేరుతో పిలుస్తారు?**
1) అతి పెద్ద నది 2) చిన్న నది
3) అస్సాం దు:ఖదాయని 4) తూర్పునది

**25. ఇండియాలో అత్యంత పొడవైన నది?**
1) కోసీ నది 2) అలకనంద నది
3) యమునా నది 4) గంగానది

**26. ఈ క్రింది వానిలో లాగూన్ (సరస్సు) కానిది?**
1) అష్టముడి సరస్సు 2) చిలుక సరస్సు
3) పెరియార్ 4) పులికాట్

**27. ప్రపంచ ప్రసిద్ధి చిల్కా సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?**
1) పశ్చిమబెంగాల్ 2) రాజస్థాన్
3) కేరళ 4) ఒడిశా

**28. సరస్సు అడుగున ఉన్న గాలిబుడగ పైకి లేచినపుడు?**
1) దాని పరిమాణం పెరుగును
2) దాని పరిమాణం తగ్గును
3) అదే పరిమాణం ఉంటుండి.
4) గిన్నె వలె పలుచన అయిపోతుంది

**29. గంగానది పొడవు దాదాపు ఎన్ని కిలోమీటర్లు?**
1) 2710 కి.మీ. 2) 2610 కి.మీ.
3) 2410 కి.మీ. 4) 2510 కి.మీ.

**30. ఈ క్రింది నదులలో దేనిని బంగ్లాదేశ్‌లో 'పద్మ' అని పిలుస్తారు?**
1) గంగ 2) బ్రహ్మపుత్ర
3) మెకాంగ్ 4) హుగ్లీ

**31. ఈ క్రింది వానిలో ఏ నది పశ్చిమ కనుమలలో ఉద్భవించలేదు?**
1) గోదావరి 2) కృష్ణా
3) శరావతి 4) మహానది

**32. ఈ క్రింది నాలుగు నదులలో పొడవులో చిన్నది ఏది?**
1) గంగ 2) సింధు
3) వోల్గా 4) హుయాయాంగ్‌హూ

**33. ఈ క్రింది వాటిలో సరిగా జతపరచనది ఏది?**
1) కాన్పూర్-గంగ 2) ఢిల్లీ-యమున
3) లక్నో-బేట్వా 4) జబల్పూర్-నర్మద

**34. క్రింది నదులలో ఎక్కువ పొడవైనది?**
1) బ్రహ్మపుత్ర 2) గంగా
3) గోదావరి 4) నర్మద

**35. ఆరావళిలో ఆవిర్భవించి కాంబె గల్ఫ్‌లోనికి ప్రవహించు నది?**
1) నేత్రావతి 2) లూని
3) సబర్మతీ 4) సాహిబి

**36. గోదావరి-మహానది మధ్య ఉన్న ప్రాంతానికి పేరు?**
1) కోస్తా ఆంధ్ర 2) కళింగ
3) త్రిలింగ 4) రాయలసీమ

**37. కటక్ పట్టణం ఏ నది ఒడ్డున ఉంది?**
1) మహానది 2) తపతి
3) కావేరి 4) నర్మద

**38. ఒడిశాలోని చిల్కా సరస్సుకు సంబంధించి వాస్తవం కానిది ఈ క్రింది వానిలో ఏది?**
1) అది ఉప్పునీటి సరస్సు
2) అది మంచినీటి సరస్సు
3) అది కుర్దా, గంజాం, పూరీ జిల్లాల్లో విస్తరించి ఉంది
4) అది 1200 చ.కి.మీ.లలో విస్తరించి ఉంది

**39. ఇండియాలో అతి పెద్ద నది?**
1) బ్రహ్మపుత్ర 2) గంగ
3) యమున 4) కావేరి

**40. శ్రీనగర్ ఏ నది ఒడ్డున ఉంది?**
1) జీలం 2) సట్లెజ్
3) గోమతి 4) అల్కానంద

**41. 'పోంగ్ డ్యామ్' ఏ నదిపై నిర్మించబడింది?**
1) బియాస్ 2) సట్లెజ్
3) రావి 4) జీలం

**42. ఈ క్రింది వానిలో సరిగా జత కుదిరింది ఏది?**
1) సర్దార్ సరోవర్-చంబల్
2) జుద్రా సరోవర్-తపతి
3) కోయనా-శరావతి
4) నారాయణపూర్-కృష్ణ

**43. హిమాలయ సమూహానికి చెందని నది?**
1) ఇండస్ (సింధు) 2) గంగ
3) బ్రహ్మపుత్ర 4) కృష్ణా

**44. కోల్‌కత్తా ఏ నది ఒడ్డున ఉంది?**
1) హుగ్లీ 2) గంగ
3) గోమతి 4) సరయు

**45. బ్రహ్మపుత్ర నది ఎక్కువగా ఏ రాష్ట్రం గుండా ప్రవహిస్తుంది?**
1) పశ్చిమబెంగాల్ 2) బీహార్
3) ఉత్తరప్రదేశ్ 4) అస్సాం

**46. సాత్పూరా పర్వత పంక్తులు ఏ నదుల మధ్య ఉన్నాయి?**
1) నర్మద మరియు తపతి
2) నర్మద మరియు మాహి
3) నర్మద మరియు సోన్
4) తాపి మరియు గోదావరి

**47. భారతదేశంలోని ఈ క్రింది నదులలో దేనికి డెల్టా లేదు?**
1) కావేరి 2) మహానది
3) నర్మద 4) గోదావరి

**48. వెంబానడ్ మరియు లోక్‌తక్ సరస్సులున్న రాష్ట్రాలు?**
1) తమిళనాడు, రాజస్థాన్
2) కేరళ, మణిపూర్
3) కేరళ, ఒడిశా 4) ఒడిశా, రాజస్థాన్

**49. క్రింది వానిని జతపరుచుము**

| పొర సరిహద్దు | ఏయే పొరల మధ్య |
|---|---|
| 1. ట్రోపో పాస్ | ఎ. థర్మోస్ఫియర్ - ఎక్సో స్ఫియర్ |
| 2. స్ట్రాటో పాస్ | బి. మిసో స్ఫియర్ - థర్మో స్ఫియర్ |
| 3. మిసో పాస్ | సి. స్ట్రాటో స్ఫియర్ - మిసో స్ఫియర్ |
| 4. థర్మోపాస్ | డి. ట్రోపో స్ఫియర్ - స్ట్రాటోస్ఫియర్ |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

**50. వాతావరణం అధ్యయనాన్ని ఏమని పిలుస్తారు?**
1. క్లైమోటాలజి 2. వెదరాలజి
3. మెటయోరాలజి 4. సిస్మాలజి

**51. స్ట్రాటో ఆవరణము పైన భాగములో ఉష్ణోగ్రతలు కొద్దిగా పెరగటానికి గల కారణము గుర్తించండి.**
1. ఉష్ణోగ్రత క్షీణత క్రమము వలన
2. వేడి గాలిని ఊర్ధ్వముఖంగా బదిలీ చేసే వహన ప్రక్రియ
3. ఓజోన్ వాయువు అతి నీలలోహిత కిరణాలను గ్రహించండి.
4. వాతావరణము ఓజోన్ పొరను వాయువు గ్రహింపచేయలేకపోవడం.

సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1.3 | 2.2 | 3.2 | 4.4 | 5.4 |
| 6.3 | 7.2 | 8.3 | 9.2 | 10.1 |
| 11.2 | 12.1 | 13.3 | 14.1 | 15.1 |
| 16.3 | 17.2 | 18.2 | 19.1 | 20.1 |
| 21.3 | 22.2 | 23.2 | 24.3 | 25.4 |
| 26.3 | 27.4 | 28.1 | 29.4 | 30.1 |
| 31.4 | 32.1 | 33.3 | 34.1 | 35.3 |
| 36.2 | 37.1 | 38.2 | 39.2 | 40.1 |
| 41.1 | 42.4 | 43.4 | 44.1 | 45.4 |
| 46.1 | 47.3 | 48.2 | | |
| 49.2 | 50.3 | 51.3 | | |



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

## కారంపూడి సచివాలయంలో
# దొంగలు పడ్డారు
### కంప్యూటర్ ఎత్తుకెళ్ళిన దుండగులు





కారంపూడి మేజర్‌న్యూస్:

కారంపూడి 1 సచివాలయంలో దొంగలు పడ్డారు. స్థానిక బస్ స్టాండ్ సెంటర్ లోని సచివాలయంలో దుండగులు కంప్యూటర్ ను ఎత్తుకెళ్లినట్లు పంచాయతీ సెక్రటరీ కాసిన్య నాయక్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం సచివాలయ సిబ్బంది విధులు నిర్వహించిన తరువాత యదా ప్రకారం తాళం వేసి వెళ్లడం జరిగిందని తిరిగి మరలా ఉదయం విధులలోకి సిబ్బంది వచ్చే సరికి తాళం తీసి చూడగా కంప్యూటర్ మాయం అయినట్లు గుర్తించారు. వెంటనే సిబ్బంది సెక్రటరీకి సమాచారం అందించారాని వేసిన తాళం వేసినట్లుగానే ఉండి సచివాలయంలో ప్రభుత్వంవారు ఇచ్చిన కంప్యూటర్ దొంగతనానికి గురికావడం అధికారులను, సిబ్బందిని ఆశ్చర్య పరుస్తుంది. సమీపంలోని సీసీ ఫుటేజ్ లను పంచాయతీ కార్యదర్శి పరిశీలిస్తున్నట్లు సమాచారం. వాస్తవంగా కంప్యూటర్‌ను దొంగలు ఎత్తుకెల్లారా లేక ఇంటి దొంగలే మాయం చేసారా అనే సందేహం ఈ సిబ్బందిలో నెలకోని ఉంది. ఈ విషయమై స్థానిక పోలీసుస్టేషన్‌లో కూడా పంచాయతీ అధికారులు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

# యథేచ్ఛగా నిషేధిత విత్తనాల అమ్మకాలు

### రైతన్నలను మోసం చేస్తున్న డీలర్లు - కల్తీ విత్తనాలు కట్టబెడుతున్నా పట్టించుకోని అధికారులు

మాచర్ల మేజర్‌న్యూస్: ఆరుగాలం శ్రమించి దేశానికి పట్టెడు అన్నం పెట్టే రైతన్నలకు డీలర్లు, వ్యవసాయ అధికారులు కుమ్మక్కై నకిలీ విత్తనాలను కట్టబెడుతుంటే చూస్తూ ఊరుకునేది లేదని ఉమ్మడి గుంటూరు జిల్లా సిపిఐ రైతు సంఘం మాజీ అధ్యక్షులు మేకపోతుల శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులలో ఎక్కువమంది నిరక్షరాస్యులు ఉన్నారని వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కల్తీ విత్తనాలను కట్టబెట్టడం దుర్మార్గం అన్నారు. బిటి 2 విత్తనాలను మాత్రమే అమ్మకాలు జరపాలని ఉన్న ప్రభుత్వ నిబంధనను తుంగలో తొక్కి నిషేధిత బిటి 3, బిటి4 విత్తనాలను రైతులకు ఎందుకు కట్టబెడుతున్నారో సమాధానం చెప్పాలన్నారు. సీజన్ లో నకిలీ విత్తనాల పట్ల రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాల్సిన వ్యవసాయ అధికారులు లంచాలకు కక్కుర్తి పడి విత్తన దుకాణా దారులతో చేతులు కలపడం సహించరానిదన్నారు. ఇటీవల గుంటూరు, పల్నాడు జిల్లా పరిధిలోని దాచేపల్లి ప్రాంతాలలో నకిలీ విత్తనాలు అమ్ముతున్న దుకాణాలపై జరిగిన వ్యవసాయ విజిలెన్స్ దాడులపై ఆయన స్పందించారు. గత ప్రభుత్వంలో గ్రామ గ్రామాన వ్యవసాయ బోర్డులు నిర్వహించి విత్తనాలు, పురుగు మందుల వాడకాలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించి సూచనలిస్తే, నాలుగేళ్ల నుండి వ్యవసాయ అధికారులు విత్తన షాపులకే పరిమితమయ్యారన్నారు. నామమాత్రపు తనిఖీలు నిర్వహించి అంతా సవ్యంగా జరుగుతున్నట్లు సర్టిఫికెట్లు మంజూరు చేస్తే, మరి నకిలీ విత్తనాలు ఎలా పుట్టుకొస్తున్నాయో వ్యవసాయ అధికారులు సమాధానం చెప్పాలన్నారు. రైతులకు రాయితీలు కల్పించి ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు ఆ దిశగా కనబడటం లేదన్నారు. వ్యవసాయాన్నే నమ్ముకున్న రైతులు మరో



పని చేయలేక లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు అందకపోవడంతో పంటలు పండక పెట్టుబడులు కట్టలేని స్థితిలో పురుగుమందులు తాగి వేలాదిమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా పాలకులకు ఏమాత్రం కనువిప్పు కలగటం లేదన్నారు. బెంగళూరులో విత్తన రీసెర్చ్ కేంద్రాలలో రిజెక్ట్ చేసిన మిర్చి విత్తనాలను తక్కువ ధరలో దుకాణదారులు కొనుగోలు చేసి వాటిని 10 గ్రాముల ప్యాకెట్లుగా మార్చి లక్షలాది రూపాయలను రైతుల నుండి దండుకుంటున్న పరిస్థితి యదేచ్ఛగా జరుగుతుంటే వారిపై కొరడా ఝులిపించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఈ తంతు మాచర్ల, గురజాల,



కారంపూడి, దాచేపల్లి, పిడుగురాళ్ళ, నరసరావుపేట ప్రాంతాలలో ఎన్నో ఏళ్లుగా జరుగుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. నిషేధిత బిటి-3,బిటి-4 విత్తనాలు వాడితే పొలంలో కలుపు పట్టదని, దిగుబడి ఎక్కువగా వస్తుందని విత్తన విక్రయ దారులు రైతులకు మాయమాటలు చెబుతుంటే, ఎప్పటికప్పుడు రైతులకు అవగాహన కల్పించాల్సిన అధికారులు ఏం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా కల్తీ విత్తనాల అమ్మకం దారులపై అధికారులు చర్యలు తీసుకొని, నాణ్యమైన విత్తనాలను ఖరీఫ్ సీజన్ లో రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేపట్టక తప్పదన్నారు.

# రౌడీలు, నేరగాళ్ల ముందు పోలీసులు ఎందుకు సాగిలబడుతున్నారు?: జీవీ ఆంజనేయులు

వినుకొండ మేజర్‌న్యూస్: రౌడీలు, నేరగాళ్ల ముందు పోలీసులు ఎందుకు సాగిలబడుతున్నారు? కారంపూడి ఘటనలో సీఐ నారాయణస్వామిపై దాడి చేసినా, పాల్వాయిగేటులో తెదేపా ఏజెంట్ నంబూరి శేషగిరిరావుపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు. హైకోర్టు కేవలం ఈవీఎం ధ్వంసం చేసిన ఒక్క కేసులోనే పిన్నెల్లికి రక్షణ కల్పించినా మిగిలిన నేరాలపై అతడిని ఇంతవరకు అదుపులోకి తీసుకోకపోవడానికి కారణమేంటని ఆయన నిలదీశారు. ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి ఉన్నంతవరకు వైకాపా రౌడీలు, గూండాల్ని పట్టుకోబోమని ఏమైనా ఒట్టు పెట్టుకున్నారా? లేదంటే సొంత డిపార్ట్‌మెంట్ అధికారిని కొట్టినా చర్యలు తీసుకోలేనంత అసమర్థ స్థితి చేరుకున్నారా పోలీసులనేది ప్రజలందరికీ చెప్పాలన్నారు ఆయన. ఈ మేరకు శనివారం ఒక పత్రికా



ప్రకటన విడుదల చేశారు జీవీ ఆంజనేయులు. విధి నిర్వహణలో ఉన్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌పై దాడి చేసి చంపబోయిన వ్యక్తి అరెస్టు విషయంలో పల్నాడు పోలీసులు చూపిస్తోన్న అలసత్వం, జాప్యం చూస్తోంటే జాలి వేస్తోందన్నారు. హౌస్ అరెస్టులో ఉంచిన ఎమ్మెల్యే సోదరులు పారిపోవడానికి సహకారంతో మొదలు ఇన్నిరోజుల వేటలో వారిని పట్టుకోకపోవడం, ఎక్కడ దాక్కున్నారో కనుక్కోలేక పోవడం చూస్తుంటే అధికారం, రౌడీయిజం చేతుల్లో ఉంటే ఏమైనా చేయొచ్చా అనే అభిప్రాయాలే బలపడుతున్నాయన్నారు జీవీ. జరుగుతున్నవన్నీ చూస్తుంటే పిన్నెల్లి సోదరులు వారంతట వారు వచ్చి మమ్మల్ని అరెస్టు చేయండి అంటే తప్ప పోలీసులు వాళ్లవైపు కన్నెత్తికూడా చూసేలా లేరని ఎద్దేవా చేశారు. జరిగిన, జరుగుతున్న పరిణమాలు చూస్తున్న రాష్ట్రప్రజానీకం, దేశంమొత్తం ముక్కున వేలేసుకుంటున్నప్పటికీ ఒక రాష్ట్ర పోలీసు యంత్రాంగం మొత్తం కలసి ఒక రౌడీ ఎమ్మెల్యేని పట్టుకోలేకపోవడం కంటే సిగ్గుచేటైనా వ్యవహారం ఇంకేమైనా ఉంటుందా అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కౌంటింగ్‌కు సమయం దగ్గర పడుతున్న తరుణంలోనైనా పోలీసులు ఈ వైకాపా ప్రభుభక్తిని పక్కనపెట్టకపోతే ఓట్ల లెక్కింపు సమయంలో జరిగే పరిణామాల్లో ప్రజలు, ప్రతిపక్షాలకు రక్షణ ఎవరో ఎన్నికల సంఘమే ఆలోచించాలని కోరారు జీవీ ఆంజనేయులు.

# ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్ట భద్రత

### జిల్లా ఎస్పీ మల్లికాగార్గ్



సత్తెనపల్లి, మేజర్ న్యూస్: జిల్లాలో ఓట్ల లెక్కింపు రోజు ఎలాంటి హింసాత్మక ఘటనలు, అల్లర్లు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని ఎస్పీ మల్లికాగార్గ్ స్పష్టం చేశారు. శనివారం సత్తెనపల్లి డీఎస్పీ కార్యాలయాన్ని ఆమె సందర్శించి సబ్‌డివిజన్ పరిధిలో పోలీస్ అధికారులతో సమావేశ మయ్యారు. నియోజకవర్గంలోని సమస్యాత్మక గ్రామాలలో భద్రత గురించి చర్చించారు. సెక్షన్ 144, పోలీసుయాక్ట్ 30అమల్లో ఉన్నందున ఎక్కువ మంది గుమికూడటం, ర్యాలీలు నిర్వహించడం నిషేధమని చెప్పారు. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో డి.ఎస్.పి గురునాథ్ బాబు, సిఐలు ఎస్.ఐలు పాల్గొన్నారు.